నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం 18 నవంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# వ్యయాలు తగ్గించి.. పనితీరు మెరుగుపరిచి

### ఇండియన్ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్




- ఇండియన్ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్ (IMHF) 2వ ఎడిషన్ నవంబర్ 8-9 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది.

**లక్ష్యం :** దేశ జాతీయ భద్రత, సైనిక వారసత్వంపై చర్చలను ప్రోత్సహించడం. యువతరానికి స్ఫూర్తిని నింపడం.

- ఈ ఫెస్టివల్‌లో ప్రాజెక్ట్ శౌర్య గాథను డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్, యునైటెడ్ సర్వీస్ ఇన్‌స్టిట్యూషన్ (USI) ఆఫ్ ఇండియా సంయుక్తంగా ప్రారంభించాయి.
- విద్య, పర్యాటక కార్యకలాపాల ద్వారా భారతదేశ సైనిక వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.

**ఈ ఫెస్టివల్‌లో కొన్ని ప్రచురణలు**

**బికాజ్ ఆఫ్ దిస్**
- ఎ హిస్టరీ ఆఫ్ ది ఇండో-పాక్ ఎయిర్ వార్ డిసెంబర్ 1971 బై ఎయిర్ ఎంఎస్ఎల్ విక్రమ్ సింగ్ (రిటైర్డ్

**వాల్యూర్ అండ్ హానర్ (శౌర్యం, గౌరవం)**
- ఇండియన్ ఆర్మీ, యునైటెడ్ సర్వీస్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ప్రచురించాయి.

**సైలెంట్ వెపన్స్, డెడ్లీ సీక్రెట్స్**
- బయోవెపన్స్ (జీవ ఆయుధాలు) ఆయుధాల యుద్ధాన్ని అరికట్టడం.

### అరుదైన పరిశోధనకు పేటెంట్


- గోదావరి నదిలో దొరికే అరుదైన పులస చేపలోని పోషకాలపై చేసిన పరిశోధనలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జంతుశాస్త్ర ఆచార్యులు పీవీ కృష్ణ పేటెంట్ సాధించారు.
- చెన్నైలోని పేటెంట్ సంస్థ జారీ చేసిన అధికారిక పత్రాన్ని ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య గంగాధర్ చేతుల మీదుగా కృష్ణ మంగళవారం అందుకున్నారు.
- ఆచార్య కృష్ణ, పులస చేపలో ప్రొటీన్లు, కొవ్వు, ఇతర పోషకాలపై పరిశోధనలు చేశారు.
- ఈ చేప మధుమేహ వ్యాధిగ్రస్థులకు దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఈ పరిశోధనలో తెలిసింది.
- పరిశ్రమల వ్యర్థాలు గోదావరిలో కలవడం వల్ల వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, దీన్ని పరిరక్షించుకునే బాధ్యత మనపై ఉందని ఆచార్య కృష్ణ చెప్పారు.
- నదుల్లో లభించే చేపలపై ఆచార్య కృష్ణ ఇప్పటివరకు 130 జర్నల్స్ రాసి, 120 సదస్సులు, అనేక కార్యశాలలు నిర్వహించారు.
- గోదావరి, హుగ్లీ నదుల్లో దొరికే ఈ చేపకి అరుదైన రుచి ఉంటుంది.



- పశ్చిమ బెంగాల్‌లో దీన్ని 'హిల్సా' అని పిలుస్తారు.
- 'హిల్సా ఇలీషా' అనే శాస్త్రీయ నామం గల ఆరోహక వలస జాతికి చెందిన పులసలను సముద్రంలో ఉన్నప్పుడు విలసలు అని అంటారు.
- పసిఫిక్ మహా సముద్ర పరీవాహక ప్రాంతాల్లో హిల్సా ఇలీషా అనే పేరు గల ఈ వలస జాతి చేపలు సంతానోత్పత్తి కోసం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాంజానియా వంటి సుదూర ప్రాంతాల నుంచి ఖండాలను దాటి హిందూ మహాసముద్రం మీదుగా ప్రయాణించి గోదావరిలోకి చేరుతాయి.

### అమెరికా చరిత్రలో తొలిసారి

- అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ప్రచార మేనేజర్ సూసీ వైల్స్‌ను వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు.
- దీంతో ఆమె అమెరికా చరిత్రలోనే మొదటి మహిళా వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నిలిచారు.
- ఫ్లోరిడాలో మే 14, 1957న జన్మించారు.
- సూసీ వైల్స్ దీర్ఘకాలంగా రిపబ్లికన్ వ్యూహకర్తగా ఉన్నారు.
- రోనాల్డ్ రీగన్ '1980 అధ్యక్ష ఎన్నికల' ప్రచారంలో, 2018లో జరిగిన ఎన్నికల్లో కూడా కీలకంగా వ్యవహరించారు.



- 2016, 2020ల్లో ఫ్లోరిడా రాష్ట్రంలో ట్రంప్ ప్రచార బాధ్యతలను ఈమె చేపట్టారు.
- 2010లో ఫ్లోరిడా గవర్నర్ పదవి కోసం రిక్ స్కాట్ ప్రచారాన్ని నిర్వహించారు.
- యుటా మాజీ గవర్నర్ జాన్ హంట్స్‌మన్ 2012 అధ్యక్ష ప్రచారానికి కూడా మేనేజర్‌గా పనిచేశారు.

### నాలుగో దశలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనానికి కసరత్తు




- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల నాలుగో దశలో భాగంగా ప్రస్తుతమున్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ (రీజినల్ రూరల్ బ్యాంక్)లను 28కి తగ్గించడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తుంది.
- ఇందుకోసం ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదంతో కేంద్రం రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తుంది.
- ఈ సంప్రదింపుల బాధ్యతను నాబార్డ్‌కు అప్పగించింది.
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ సహా 12 రాష్ట్రాల్లో ఒకటి కంటే ఎక్కువ గ్రామీణ బ్యాంక్‌లు సేవలందిస్తున్నాయి.
- కాగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒక్కటే ఉంది.
- విలీన ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న 15 ఆర్ఆర్‌బీలు విలీనం కానున్నాయి.
- ఇందులో ఏపీలో కెనరా బ్యాంక్‌కు చెందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ ఆధీనంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు విలీన ప్రతిపాదనలో ఉన్నాయి.
- ఈ నాలుగు బ్యాంక్‌లను ఒక్కటిగా చేసి కెనరా బ్యాంక్ కిందకు తీసుకురావాలని భావిస్తున్నారు.
- ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 3, బీహార్, గుజరాత్, జమ్మూకశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లో రెండేసి చొప్పున గ్రామీణ బ్యాంక్‌లున్నాయి.
- 2004-05 నుంచి మూడు దశల్లో విలీనాలు చేపట్టడం ద్వారా 196 గ్రామీణ బ్యాంక్‌లు 43కు తగ్గాయి.
- దీంతో వాటి వ్యయాలు తగ్గుతాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.
- ఒకే రాష్ట్రం, ఒకే గ్రామీణ బ్యాంక్ వల్ల ఆయా బ్యాంక్‌ల పనితీరు మెరుగుపడుతుందని ఆర్థిక సేవల శాఖ అధికారి పేర్కొన్నారు.
- గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యాపారులకు సులభంగా రుణాలివ్వడానికి ఆర్ఆర్‌బీ చట్టం-1976 కింద గ్రామీణ బ్యాంకులు ఏర్పడ్డాయి.
- గ్రామీణ బ్యాంకుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 50 శాతం వాటా ఉంది. మరో 35 శాతం స్పాన్సర్ బ్యాంక్‌కు, మిగతా 15 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉంది.

**కరెంట్ అఫైర్స్**

- దేశంలో గతంలో 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులుండేవి.
- అయితే 2004-05 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఆర్‌బీల నిర్మాణాత్మక విలీన ప్రక్రియను నాటి కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టింది.
- మూడు దశల్లో చేపట్టిన విలీనాలతో దేశవ్యాప్తంగా ఆర్ఆర్‌బీల సంఖ్య 2020-21 నాటికి 196 నుంచి 43కు తగ్గింది.
- 1976 ఆర్ఆర్‌బీ చట్టం కింద ఈ బ్యాంకులన్నీ ఏర్పాటయ్యాయి.
- చిన్న-సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులకు రుణ, ఇతరత్రా సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశంతో వీటిని తీసుకువచ్చారు.

### యూపీ మదర్సా చట్టం రాజ్యాంగబద్ధమే

- మదర్సా చట్టం రాజ్యాంగంలోని 14, 21ఏ అధికరణలకు, లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉందంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనం ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా-2004 ఎడ్యుకేషన్ చట్టాన్ని సమర్థిస్తూ కొట్టివేసింది.

**ముఖ్యాంశాలు**

- ఈ చట్టం రాష్ట్రప్రభుత్వ శాసనాధికార పరిధిలోనే ఉందని, లౌకికవాదాన్ని కారణంగా చూపిస్తూ శాసనాన్ని రద్దు చేయలేరని స్పష్టం చేసింది. విద్య నాణ్యతను నియంత్రించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.
- ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా-2004 ఎడ్యుకేషన్ చట్టం రూపకల్పనలో లోపాలున్నాయని నిరూపించినప్పుడు, ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ నిబంధనలకు భంగం కలిగినట్లు నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ చట్టాన్ని రద్దు చేయగలరని తెలిపింది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలోని అంశాల్లో 25వది విద్య అని గుర్తుచేసింది. మదర్సాల్లో ఉన్నతవిద్యకు సంబంధించి ఇచ్చే 'ఫాజిల్ (డిగ్రీతో సమానం)', 'కామిల్ (పీజీతో సమానం)' మాత్రం యూజీసీ చట్టానికి, కేంద్ర జాబితాలోని 66వ అంశానికి విరుద్ధమని, కాబట్టి వాటిని రాజ్యాంగ విరుద్ధంగా పరిగణించవచ్చని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



- భాష, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని సర్వోన్నత న్యాయస్థానం గుర్తుచేసింది.
- మదర్సాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన అలహాబాద్ హైకోర్టు... ఆ పాఠశాలలను తక్షణమే మూసివేసి అక్కడి విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని ఆదేశించింది. అయితే తాజా తీర్పుతో విద్యార్థులకు, విద్యాసంస్థలకు ఊరట లభించింది.
- రాజ్యాంగంలోని 25వ ప్రవేశికకు అనుగుణంగానే ఈ చట్టం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా-2004 ఎడ్యుకేషన్ చట్టం**

- ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలను నియంత్రిస్తూ మదర్సాల్లో నాణ్యమైన విద్యను బోధించేలా, అర్హులైన ఉపాధ్యాయులను నియమించేలా, పరీక్షలు నిర్వహించేలా చూసేందుకు ఈ చట్టాన్ని యూపీ ప్రభుత్వం 2004లో రూపొందించింది.

### కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్

- గురునానక్ 550వ జయంతి సందర్భంగా 2019 నవంబర్ 9న ఈ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. 2019 అక్టోబర్ 24న ఐదేళ్ల పాటు భారత్, పాక్ ఈ నడవాపై ఒప్పందం కుదుర్చుకున్నాయి.
- ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన SCO సదస్సులో విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌పై భారత్-పాకిస్థాన్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించాయి.
- ఈ కారిడార్ ద్వారా భారతీయులు ఎలాంటి వీసా అవసరం లేకుండానే ఈ నడవా ద్వారా పాక్‌లోని పవిత్ర గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను దర్శనం చేసుకోవచ్చు.
- భారత్‌లోని డేరా బాబా నానక్ నుంచి పాక్‌లోని నరోవాల్ జిల్లాలో ఉన్న గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను కలుపుతూ ఈ కారిడార్‌ను నిర్మించారు. సిక్కుల గురువు గురునానక్ తన చివరి రోజుల్లో ఇక్కడ నివసించారు. దీంతో సిక్కులు ఈ ప్రాంతాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు.
- పార్లమెంట్ నివేదిక ప్రకారం, 2022 వరకు 1,10,670 మంది భారత్‌తో పాటు విదేశాల్లో ఉంటున్న భక్తులు ఈ కారిడార్‌ను ఉపయోగించుకున్నారు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### బీఆర్‌వోలో....

బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో)లో జనరల్ రిజర్వ్ ఇంజినీర్ ఫోర్స్ కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 466
- పోస్టులు: డ్రాఫ్ట్స్‌మ్యాన్, సూపర్‌వైజర్, టర్నర్, మెషినిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: www.marvels.bro.gov.in

### ఐఐటీలో..

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ-బాంబే)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 28
- పోస్టులు: టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ మెకానిక్, టెక్నికల్ సూపరింటెండెంట్, స్పోర్ట్స్ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 29
- వెబ్‌సైట్: https://www.iitb.ac.in

### బెల్‌లో...

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: ప్రాజెక్ట్ ఇంజినీర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: నవంబర్ 30
- వెబ్‌సైట్: www.bel-india.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మానవుడి స్థిరజీవనానికి దారితీసిన సంఘటన?



**టెట్ ప్రత్యేకం**
**సోషల్ స్టడీస్**

1. పటాల తయారీలో ప్రక్షేపణం విధానాన్ని కనుగొన్నది?
   1) జేమ్స్ రన్నెల్ 2) మెర్కేటర్
   3) విలియం లాంబ్టన్
   4) టాలమీ
2. చిత్తుపటం ప్రధాన లోపం?
   1) ఆకారం స్పష్టంగా ఉండదు
   2) వాస్తవ దూరం తెలియదు
   3) ప్రయాణ మార్గం తెలుసుకోవచ్చు
   4) ప్రదేశాలను గుర్తించలేము
3. కింది వాటిలో కాంటూరు రేఖల లక్షణం కానిది?
   1) వంకరటింకరగా ఉండవచ్చు
   2) దగ్గరగా లేదా దూరంగా ఉండవచ్చు
   3) రెండు రేఖలు ఖండించుకొంటాయి
   4) భూస్వరూపాన్ని బట్టి ఆకారం మారుతుంది
4. కాంటూరు రేఖలు ఎవరికి ఉపయోగం ?
   1) రోడ్లు, ఆనకట్టలు నిర్మించేవారికి
   2) పంటలు సాగుచేసే రైతులు
   3) వ్యాపారులకు
   4) గ్రామీణ ప్రజలకు
5. పటం స్కేల్ 1 సెం.మీ : 150 మీ. అయితే పటంలో రెండు బిందువుల మధ్య దూరం 4 సెం.మీ అయితే వాస్తవ దూరం?
   1) 400 మీ. 2) 500 మీ.
   3) 600 మీ. 4) 900 మీ.
6. కోహిమా నుంచి జైపూర్ వెళ్లడానికి ప్రయాణించాల్సిన దిక్కు?
   1) తూర్పు 2) పశ్చిమం
   3) ఉత్తరం 4) దక్షిణం
7. భారతదేశం మధ్యనున్న పర్వతాలు?
   1) ఆరావళి
   2) తూర్పుకనుమలు
   3) పశ్చిమకనుమలు
   4) వింధ్య, సాత్పురా
8. భూమిపై నుంచి వస్తువులు వ్యక్తులు జారి పడిపోకుండా ఉండటానికి గల కారణం?
   1) భూభ్రమణం
   2) భూమి ఆకర్షణ శక్తి
   3) భూ పరిభ్రమణం
   4) భూమి చాలా పెద్ద పరిమాణంలో ఉండటం
9. కింది వాటిలో ఒకే పొడవును కలిగిన రేఖలు?
   1) భూమధ్యరేఖ, కర్కట రేఖ
   2) భూమధ్య రేఖ, గ్రీనిచ్ రేఖ
   3) గ్రీనిచ్ రేఖ, అంతర్జాతీయ దినరేఖ
   4) అంతర్జాతీయ దినరేఖ, కర్కట రేఖ
10. 180 డిగ్రీల రేఖాంశాన్ని ఏ విధంగా పిలుస్తారు?
    1) గ్రీనిచ్ మెరిడియన్
    2) యాంటీ మెరిడియన్
    3) ఎన్నో - డొమిని 4) ఏదీకాదు
11. 1492లో కొలంబస్ ఏ దీవులను కనుగొన్నాడు?
    1) తూర్పు ఇండియా
    2) కరేబియన్ దీవులు
    3) మడగాస్కర్ దీవులు
    4) జపాన్ దీవులు
12. భూభ్రమణం దిశను గుర్తించండి.
    1) పడమర నుంచి తూర్పునకు
    2) తూర్పు నుంచి పడమరకు
    3) ఉత్తరం నుంచి దక్షిణానికి
    4) దక్షిణం నుంచి ఉత్తరానికి
13. లండన్ నుంచి వెళ్లే రేఖాంశాన్ని 0 డిగ్రీల రేఖాంశంగా గుర్తించడానికి కారణం?
    1) ఇది రేఖాంశాలన్నింటికి మధ్యగా ఉంది
    2) అప్పట్లో ప్రపంచంలో అధిక భాగాన్ని ఇంగ్లండు పరిపాలిస్తుంది
    3) ఇది సమయాన్ని లెక్కించడానికి అనుకూలం
    4) భౌగోళిక అన్వేషకాలు ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయి
14. భారత కాలమానానికి గ్రీనిచ్ కాలమానానికి తేడా?
    1) 3 1/2 గంటలు
    2) 2 1/2 గంటలు
    3) 5 1/2 గంటలు
    4) 6 1/2 గంటలు

16\. భూమి మధ్య నుంచి ఉత్తర దక్షిణ ధ్రువాలను కలిపే ఊహారేఖ పేరు?
   1) కక్ష్య 2) అక్షం
   3) అక్షాంశం 4) భూమధ్య రేఖ

16\. విజయవాడ కృష్ణా నదికి ఏ ఒడ్డున ఉంది?
   1) తూర్పు 2) పశ్చిమ
   3) ఉత్తర 4) దక్షిణ

17\. స్వయం మట్టి మార్పిడి విధానాన్ని అనుసరించే నేలలు?
   1) ఎర్ర నేలలు 2) ఒండ్రు నేలలు
   3) నల్ల నేలలు 4) ఇసుక నేలలు

18\. 2011 జనాభా గణన ప్రకారం తెలంగాణలో పురుషులు?
   1) 181.04 లక్షలు
   2) 176.12 లక్షలు
   3) 169.04 లక్షలు
   4) 177.04 లక్షలు

19\. తెలంగాణ రాష్ట్రంలో 2011లో స్త్రీ అక్షరాస్యత రేటు?
   1) 74.04 శాతం 2) 66.46 శాతం
   3) 48.06 శాతం 4) 57.99 శాతం

20\. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు?
   1) 12,765 2) 9778
   3) 7778 4) 6778

21\. కోయ తెగ ప్రజలు తెలంగాణలో నివసిస్తున్నారు. కోయ అంటే?
   1) అడవుల్లో నివసించే మనిషి
   2) కొండల్లో ఉంటున్న మనిషి
   3) కొండల్లో నివసించే గిరిజనుడు
   4) అడవిలో నివసించే దేవుని జాతి ప్రజలు

22\. చిక్రుపల్లి వద్ద గోదావరి నది సమీపంలో గల జలపాతం?
   1) కడెం 2) కుంతాల
   3) బొగతా 4) పొచ్చెర

23\. పెనుగోలు గ్రామం చుట్టూ విస్తరించి ఉన్న గుట్టల్లో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.
   1) ఉత్తరం - కర్రెగుట్ట
   2) దక్షిణాన - ఎర్రగుట్ట
   3) తూర్పున - కల్లుగుంటలు గుట్ట
   4) పడమర - చినకుమ్మరి లంక

24\. కోయ గిరిజనులు వ్యవసాయాన్ని ఏ విధానంలో చేస్తారు?
   1) సాంద్ర 2) విస్తృత
   3) వాణిజ్య 4) ఝూమ్

25\. కోయలు కరికొమ్మలతో రుచికరమైన ఆహారాన్ని తయారు చేస్తారు? కరికొమ్మలు అంటే?
   1) జింక తల 2) వెదురు చిగుళ్లు
   3) కందమూలాలు
   4) నల్లటి పండు విత్తనాలు

26\. నల్లదేవివాగు ప్రారంభమయ్యే ప్రదేశం?
   1) కర్రగుట్ట 2) వంక మామిడి గుట్ట
   3) కల్లు కుంటల గుట్ట
   4) చిన కుమ్మరి లంక

27\. అడవులు నరికి కొన్ని సంవత్సరాలు భూమిని సాగు చేసి తరువాత మరో ప్రాంతంలో వ్యవసాయం చేసే విధానం?
   1) విస్తృత 2) సాంద
   3) పోడు 4) వాణిజ్య

28\. కోయలు వ్యవసాయ భూమిని ఎందుకు దున్నరు?
   1) నాగలంటే తెలియదు
   2) వర్షాలకు భూసారం కొట్టుకు పోకుండా ఆపడానికి
   3) భూమి దున్నడం వారి మతాచారాలకు వ్యతిరేకం
   4) వారుండే ప్రాంతాలు దున్నడానికి వీలుకావు

29\. బందరు కాలువకు నీరు సరఫరా చేసే రిజర్వాయర్?
   1) నాగార్జున సాగర్ 2) శ్రీశైలం
   3) పులిచింతల
   4) ప్రకాశం బ్యారేజ్

30\. ఒండ్రునేలలు వేటి వల్ల ఏర్పడతాయి?
   1) నదులు 2) గాలి
   3) అగ్నిపర్వత లావా
   4) రూపాంతర శిలలు

31\. కృష్ణానదికి వరదలు వచ్చిన సంవత్సరం/సంవత్సరాలు?
   1) 1997 2) 2006
   3) 2009 4) పైవన్నీ

32\. కింది వాటిలో అత్యంత దీర్ఘకాల పంట?
   1) వరి 2) చెరకు
   3) మొక్కజొన్న 4) అరటి

33\. మానవుడి స్థిరజీవనానికి దారితీసిన సంఘటన?
   1) నిప్పును కనుగొనడం
   2) చక్రాన్ని కనుగొనడం
   3) వ్యవసాయం ప్రారంభించడం
   4) ఆయుధాల తయారీ

34\. మానవుడు పంటలు పండించడం ఎన్ని సంవత్సరాల క్రితం నుంచి ప్రారంభించాడు?
   1) 8000 2) 9000
   3) 10,000 4) 12,000

35\. ఆదిమానవుడు నిప్పును కింది ఏ అవసరాలకు ఉపయోగించాడు?
   ఎ. క్రూర మృగాలను తరమడానికి
   బి. గుహల్లో వెలుగు కోసం
   సి. చెక్కను గట్టిపరచడానికి
   1) ఎ, బి 2) ఎ, సి
   3) ఎ, బి, సి 4) బి, సి

36\. ఆంత్రోపాలజిస్టులు అధ్యయనం చేసే అంశం?
   1) గిరిజన ప్రజలు
   2) చారిత్రక కట్టడాలు
   3) దేవాలయాలు
   4) ప్రాచీన నగరికత

37\. గోండుల గ్రామపెద్దను ఏమంటారు?
   1) భర్తుక 2) పట్లం
   3) గృహపతి 4) దాస

38\. కింది వాటిలో గిరిజన సమాజ లక్షణం కానిదేది?
   1) ధనిక, పేద తారతమ్యాలుండవు
   2) తెగలోని వారందరూ అన్ని పనులు చేస్తారు
   3) స్త్రీ, పురుషులు సమాన అధికారాలు కలిగి ఉంటారు
   4) అందరి మధ్య బంధుత్వం ఉంటుంది

39\. 1940లో ప్యూరర్ హైమన్ డార్ఫ్ ఎవరిపై పరిశోధనలు చేశాడు?
   1) కొండరెడ్లు 2) చెంచులు
   3) గోండులు 4) పైవన్నీ

40\. కింది వాటిలో ప్రజలు కొత్త ప్రదేశాల్లో స్థిరపడటానికి కారణం?
   ఎ. వరదలు బి. వర్తకం
   సి. అంటువ్యాధులు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) బి, సి 4) ఎ, సి

41\. థార్ ఎడారి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
   1) భారతదేశం, చైనా
   2) భారతదేశం, ఆఫ్గనిస్థాన్
   3) భారతదేశం, పాకిస్థాన్
   4) భారతదేశం, మయన్మార్

42\. జైసల్మీర్, బికనీర్, జోధ్‌పూర్‌లు ముఖ్య పట్టణాలుగా ఎదగడానికి కారణం?
   1) ఈ ప్రాంతాల నుంచి సాగునీటి కాలువ నిర్మించడం
   2) ఇవి వర్తకులు ప్రయాణించే మార్గంలో ఉండటం
   3) ఇక్కడ కోటలు దేవాలయాలుండటం
   4) ఇక్కడ వెండి, మార్బుల్ గనులు ఉండటం

43\. పుష్కర్ సరస్సు ఏ రాష్టంలో ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) మహారాష్ట్ర 4) సిక్కిం

44\. విదేశీ యాత్రికులు థార్ ఎడారిని సందర్శించడానికి కారణం?
   1) ఇక్కడ ఎడారి అందాలు ఆస్వాదించడానికి
   2) ఇక్కడ ప్రజల వైవిధ్యం చూడటానికి
   3) ఇక్కడ వాతావరణం ఆస్వాదించడానికి
   4) ఇక్కడ వైద్యం చేయించుకోడానికి

45\. రాజస్థాన్‌లో మిఠాయిలు, చిరుతిళ్లకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం?
   1) జైసల్మీర్ 2) బికనీర్
   3) జైపూర్ 4) జోధ్‌పూర్

46\. కాంచన గంగ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) సిక్కిం 2) అరుణాచల ప్రదేశ్
   3) పశ్చిమబెంగాల్ 4) అసోం

47\. సిక్కిం భారతదేశంలో కలిసిపోయిన సంవత్సరం?
   1) 1970 2) 1980
   3) 1975 4) 1985

48\. సిక్కింలో ప్రసిద్ధి చెందిన బౌద్ధమతం?
   1) రుమేటిక్ మఠం
   2) చోగ్యాల్ మఠం
   3) నేపాలి మఠం
   4) లామా మఠం

49\. కౌటిల్యుడు రచించిన 'అర్థశాస్త్రం'లో చర్చించబడిన అంశం?
   1) రాజ్యపాలన
   2) ఆర్థిక విషయాలు
   3) సాహిత్యం 4) శిల్పాలు

50\. ప్రజల్లో ధర్మప్రచారం చేయడానికి అశోకుడు నియమించిన అధికారులు?
   1) ధర్మ మహామాత్రులు
   2) రాజామాత్యులు
   3) ధర్మ రాయబారులు
   4) ఎవరూకాదు

51\. కర్ణాటకలోని బళ్లారిలో లభించిన మ్యాకదోని శాసనం ఏ రాజు కాలానికి చెందింది?
   1) యజ్ఞశ్రీ శాతకర్ణి
   2) గౌతమీపుత్ర శాతకర్ణి
   3) పులోమావి
   4) వశిష్ఠపుత్ర పులోమావి

52\. చంద్రగుప్త మౌర్యుడి కుమారుడు?
   1) బిందుసారుడు 2) అశోకుడు
   3) బింబిసారుడు 4) సంప్రీతి

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 2-2 | 3-3 | 4-1 | 5-3 |
| 6-2 | 7-4 | 8-2 | 9-3 | 10-2 |
| 11-2 | 12-1 | 13-2 | 14-3 | 15-2 |
| 16-3 | 17-3 | 18-2 | 19-4 | 20-1 |
| 21-2 | 22-3 | 23-2 | 24-4 | 25-2 |
| 26-1 | 27-3 | 28 2 | 29-4 | 30-1 |
| 31-4 | 32-2 | 33-3 | 34-4 | 35-3 |
| 36-1 | 37-2 | 38-3 | 39-3 | 40-2 |
| 41-3 | 42-2 | 43-1 | 44-2 | 45-2 |
| 46-1 | 47-3 | 48-1 | 49-1 | 50-1 |
| 51- 3 | 52-1 | | | |

**ఆంజనేయులు**
ఫ్యాకల్టీ,ఏకేఆర్ స్టడీ సర్కిల్